క్లుప్తంగా

అనుమతి లేని పాఠశాల సీజ్

విద్యారణ్యపురి: హనుమకొండలోని నక్కలగుట్ట ప్రాంతంలో అనుమతి లేకుండా నడపుతున్న ఓ ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేసినట్లు హనుమకొండ ఎంఈఓ రాంకిషన్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలను నడుపుతున్నారని ఫిర్యాదు రాగా, ఇటీవల ఆ పాఠశాలను సీజ్ చేసి యాజమాన్యానికి నోటీస్ ఇచ్చినప్పటికీ మళ్లీ యథావిధిగా ఆ పాఠశాలను నడుపుతున్నారని డీఈఓకు ఫిర్యాదు వచ్చిందని తెలిపారు. దాంతో డీఈఓ ఎండీ.అబ్దుల్‌హై ఆదేశాలతో ఆ పాఠశాలను మళ్లీ సీజ్ చేసినట్లు రాంకిషన్‌రాజు తెలిపారు.

నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



హసన్‌పర్తి: వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను హనుమకొండ ఆర్డీఓ రమేష్ ఆదేశించారు. నిమజ్జనానికి ఎంపిక చేసిన హసన్‌పర్తి పెద్ద చెరువును ఆర్డీఓ రమేష్, కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ ప్రసాద్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ గోపి, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఏడీ గంగారెడ్డి, ఏఈ గంగమ్మ, ఆర్ఐ ప్రణయ్, విద్యుత్ సిబ్బంది రాజేందర్, వాజీద్ పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన వాయిదా

రామన్నపేట: వరంగల్ నగరంలోని 22వ డివిజన్ కొత్తవాడ బొడ్రాయి ప్రతిష్ఠాపన అక్టోబర్ నెలలో నిర్వహించాల్సి ఉండగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బొడ్రాయి ప్రతిష్ఠాపన వాయిదా వేసుకోవాలని మట్టెవాడ ఏసీపీ బోనాల కిషన్ ఆదేశించారు. ప్రజల మధ్య సమన్వయం లోపంతో పాటు ఎన్నికల సమీపిస్తున్న క్రమంలో ఈ కార్యక్రమాన్ని వేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల అనంతరం నిర్వహించుకోవాలని చెప్పారు.

నాయీ బ్రాహ్మణ సంఘం ఎన్నిక



హన్మకొండ చౌరస్తా: భద్రకాళి హనుమకొండ పట్టణ నాయీ బ్రాహ్మణ పొదుపు సహకార సంఘం కార్యవర్గాన్ని హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో బుధవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సింగారపు శ్యామ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాముల సుదర్శన్, కోశాధికారిగా ములుకనూరు వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా సముద్రాల విజేందర్, ముత్యాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా చెన్న రవీందర్, కార్యవర్గ సభ్యులుగా వంగపల్లి హరీశ్, జంపాల చంద్రమౌళి, మురహరి రాకేష్, సముద్రాల సురేష్, గౌరవ అధ్యక్షులుగా టీ.శ్రీనివాస్, రాములు, జే.ప్రభాకర్, గౌరవ సలహాదారులుగా రావుల విశ్వప్రసాద్, సింగారపు శివాజీ, చెన్న రాములు ఎన్నికయ్యారు.

లేబర్ కార్డు ఆన్‌లైన్ దరఖాస్తులు

ఖిలా వరంగల్: వరంగల్ తూర్పుకోటలో పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లేబర్ కార్డుల ఆన్‌లైన్ దరఖాస్తులకు అపూర్వ స్పందన లభించింది. ఈమేరకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై దరఖాస్తుల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. లేబర్ కార్డులను ప్రతీ కార్మికుడు తీసుకుని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, బోగి సురేష్, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



వరంగల్: వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో హమాలీ కార్మికుడిగా పనిచేస్తున్న అన్నెబోయిన స్వామి ఇటీవల మృతి చెందారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను తెలంగాణ పొదుపు మార్కెటింగ్ సొసైటీ ప్రతినిధులు బుధవారం పరామర్శించి రూ.18వేల నగదు అందజేశారు. హమాలీ సంఘం అధ్యక్షుడు సాంబయ్య, సొసైటీ బాధ్యులు బిట్ల కృష్ణ, పాపని భాస్కర్, మహ్మద్ అలీ, సూరయ్య, బూర ప్రకాష్, గాదె శేఖర్, రాజేష్, రంజిత్, సర్వర్, హరీష్, సాజిత్ పాల్గొన్నారు.

నేడు సాహిత్య, సంగీత సమ్మేళనం

హన్మకొండ కల్చరల్: అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా హనుమకొండ తెలంగాణ రాష్ట్ర కవుల సంక్షేమ సంఘం, ఏకశిల కరోకే క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సాహిత్యం, సంగీత సమ్మేళనం నిర్వహించనున్నట్లు వరల్డ్ పీస్ సొసైటీ వ్యవస్థాపకుడు మహ్మద్ సిరాజుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం హనుమకొండ పద్మాక్షిగుడి రోడ్డులోని డాక్టర్ జగదీష్‌బాబు కళావేదికలో నిర్వహించనున్న సమ్మేళనంలో కవులు, సంగీత కళాకారులు పాల్గొని 'ప్రేమ' అనే అంశంపై తమ కవితలు, గేయాలు వినిపించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పూజలందుకుంటున్న గణనాథుడు



పూజలు చేస్తున్న అరూరి విశాల్, నాయకులు



మడికొండ: పూజలో యువజన సంఘం సభ్యులు



కాజీపేట: పూజలు చేస్తున్న జంగా, నాయకులు

హసన్‌పర్తి: నగర వ్యాప్తంగా కొలువుదీరిన గణనాథులకు భక్తులు బుధవారం విశేష పూజలు చేశారు. హసన్‌పర్తి మండలం మడిపల్లిలో ప్రతిష్ఠించిన గణేశుడి విగ్రహం వద్ద వర్ధన్నపేట సోషల్ మీడియా అధ్యక్షుడు అరూరి విశాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్, వైస్ ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఇంద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, ఉపసర్పంచ్ రంజిత్, గ్రామ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రాజు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

66వ డివిజన్‌లో మహా అన్నదానం

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని 66వ డివిజన్ గాంధీనగర్‌లో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీ కమిటీ అధ్యక్షుడు దీకొండ భిక్షపతి, ప్రధాన కార్యదర్శి ఆరెల్లి వెంకటస్వామి, సభ్యులు శ్రీనివాస్, నాగరాజు, వెంకటేశ్వర్లు, అరవింద్, కిరణ్, సాయి, శ్రీకాంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

మడికొండలో పూజలు

మడికొండ: మడికొండలోని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతికి భక్తులు బుధవారం పూజలు చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎడబోయిన ప్రభాకర్, దుబాసి పద్మారావు, మూల ప్రశాంత్, వంగాల శ్రావణ్, బండారి మహేందర్, కిషన్, దాసరి వీరేష్, అప్పి, జిట్ట అనిల్, రోడ్డ దయాకర్, అంకేశ్వరపు రాము, వెంకటస్వామి పాల్గొన్నారు.



డీజిల్‌కాలనీలో కూచిపూడి నృత్య కళాకారులు

డీజిల్ కాలనీలో కూచిపూడి నృత్య ప్రదర్శన

కాజీపేట రూరల్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాజీపేట డీజిల్‌కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం శ్రీశివసాయి నృత్య కళాక్షేత్రం కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. 18మంది పిల్లలు నృత్య ప్రదర్శన చేశారు.

మట్టి గణపతికి ప్రత్యేక పూజలు

ఖిలా వరంగల్: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ శివనగర్‌లోని శివ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో వందన హైస్కూల్ ప్రిన్సిపాల్, ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆడెపు శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి విఘ్నేశ్వరుడికి బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా గణనాథుడికి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వందన స్కూల్ కరస్పాండెంట్ ఆడెపు విజయకుమారి, సామ్రాట్ వినీత, శ్రీనివాస్, సుప్రజ, దేవి, సరళ, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఖిలా వరంగల్: పూజలో ఆడెపు శ్యాంసుందర్



కేయూసీ మొదటి గేట్ వద్ద శ్రీనాథ్, తదితరులు

కాజీపేటలో..

కాజీపేట: కాజీపేట ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన గణపతికి డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు.



కమలాపూర్‌లో సుశాంత్



కేఎంసీ వద్ద మట్టి ప్రతిమతో శివప్రసాద్ సెల్ఫీ



వడ్డేపల్లిలో మండల సమ్మయ్య



భీమారంలో ముత్యం అరుణ్, ప్రణతి

చిరు ధాన్యాలతో పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం



మాట్లాడుతున్న కార్పొరేటర్ మరుపల్లి రవి

ఖిలా వరంగల్: చిరు ధాన్యాలతో వండిన ఆహార పదార్థాలను మహిళలు స్వీకరిస్తే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ విశ్వజ, కార్పొరేటర్లు పల్లం పద్మ, మరుపల్లి రవి, పోశాల పద్మ, ఈదురు అరుణ విక్టర్ తెలిపారు. ఈమేరకు వరంగల్ ఉర్సు కరీమాబాద్ సీఆర్‌సీ కమ్యూనిటీ హాల్, మామునూరులో అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ మాధవి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకుకూరలు, పప్పు దినుసులతో తయారు చేసిన కూరలు రక్తాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ కార్తీక్, పావని, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అమోఘం

ఖిలా వరంగల్: రెడ్ క్రాస్ సంచార వైద్యశాల వైద్య సేవలు అమోఘమని ఎలగందుల వృద్ధాశ్రమ నిర్వాహకుడు లక్ష్మీనారాయణ అన్నారు. ఈమేరకు వరంగల్ నెక్కొండ రోడ్డుపై నక్కలపెల్లి రాంగోపాల్ సమీపంలోని ఎలగందుల వృద్ధాశ్రమంలో రెడ్ క్రాస్ మొబైల్ మెడికేర్ యూనిట్ హనుమకొండ ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు కిషన్‌రావు, డాక్టర్ మదన్‌మోహన్‌రావు హాజరై అనాథ వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, శివకుమార్, గంగాధర్, కల్పన, పవన్, నర్సింహచారి, లక్ష్మణ్‌రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిర్వాహకుడు లక్ష్మీనారాయణ

ముగిసిన సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ

రామన్నపేట: వరంగల్ ములుగురోడ్డులోని లాల్ బహదూర్ కళాశాలలో ప్లేస్‌మెంట్ విభాగం, మ్యూజికల్ బస్ పౌండేషన్ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్.రావు తెలిపారు. బుధవారం శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయని చెప్పారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ బస్ కోఆర్డినేటర్ లకావత్ సాగర్, శృతి, సభ్యులు రాజేశ్వర్‌రావు, రాణి, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లు ఆమోదంపై హర్షం



కాజీపేటలో కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్యకర్తలు

కాజీపేట: కాజీపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్రపటానికి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. చట్టసభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన నేపథ్యంలో పలువురు కార్యకర్తలతో కలిసి కవిత చిత్రపటానికి పాలాభిషేకం జరిపించారు. అనంతరం పలు పార్టీల నుంచి వచ్చిన కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ కమిటీ సభ్యుడు కాటపురం రాజు, డివిజన్ అధ్యక్షుడు రంజిత్ కుమార్, ఫర్వీన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు అభినందనలు

హన్మకొండ: భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను భారత జాగృతి యువత రాష్ట్ర అధ్యక్షుడు కొరబోయిన విజయ్‌కుమార్ కలిశారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా మహిళా బిల్లుపై పోరాడిన కల్వకుంట్ల కవితను ఆయన హైదరాబాద్‌లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.



శ్వేతార్కుడికి ద్వాదశ వర్ణాలతో అభిషేకం



అభిషేకం చేస్తున్న అనంత మల్లయ్యశర్మ

కాజీపేట: గణపతి నవరాత్రి బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా కాజీపేట శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో స్వామివారికి పండితులు బుధవారం పంచామృతం, ద్వాదశ వర్ణాలతో సహస్ర ధారాభిషేకం నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపకుడు ఐనవోలు అనంత మల్లయ్యశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులు గణపతి దీక్షలు స్వీకరించారు. మహిళా భక్తులు సామూహిక సహస్ర మోదక పూజ చేశారు. నేల గంధంతో శ్వేతార్కుడు, ఆది మూలగణపతిని భక్తులు అభిషేకించారు. అనంతరం, భక్తులకు అన్నపూర్ణ కేంద్రంలో మహాన్నదానం చేశారు.

మహా అన్నదానం

హన్మకొండ: సిద్ధం గణేష్ జయంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులైన డాల్ఫిన్ బేకరి, రెస్టారెంట్ నిర్వాహకులు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ సుబేదారిలోని డాల్ఫిన్ బేకరి వద్ద బేకరి నిర్వాహకుడు సిద్ధం రాజయ్య కుమారుడు సిద్ధం గణేష్ 55వ జయంతిని బుధవారం జరుపుకున్నారు. ముందుగా గణేష్ చిత్రపటానికి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో విజయ, సూర్య వంశీ, తేజస్విని, సునయన, శ్రీధర్, శ్వేత, మురళి, రూప, కిరణ్, పద్మ, సహజ్, స్వరళి, స్ఫూర్తి, సిరి, శ్రేష్ఠ, సాయిసోహన్, సిబ్బంది పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న బేకరి నిర్వాహకులు

గౌడ గర్జనను విజయవంతం చేయాలి



అభివాదం చేస్తున్న గౌడ జేఏసీ నాయకులు

కాజీపేట అర్బన్: అక్టోబర్ 1న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించనున్న గౌడ గర్జన సభను విజయవంతం చేయాలని గౌడ జేఏసీ చైర్మన్ బైరి రవికృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. నగరంలోని హంటర్‌రోడ్డులో కాకతీయ గౌడ హాస్టల్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక్క శాసన సభ స్థానాన్ని గౌడలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌడ జేఏసీ నాయకులు తీగల జీవన్‌గౌడ్, చిర్ర రాజు, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జనగాం శ్రీనివాస్‌గౌడ్, పులి శ్రీనివాస్, మార్క రవి, గోని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్, జూలూరి రంజిత్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సైన్స్ సెమినార్‌కు ఏకశిల విద్యార్థి ఎంపిక

హసన్‌పర్తి: జాతీయ స్థాయి సైన్స్ సెమినార్‌కు ఏకశిల పాఠశాల విద్యార్థి హన్సిక ఎంపికైంది. రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో హన్సిక ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. 'చిరు ధాన్యాలు – సంపూర్ణ ఆహారం' అనే అంశంపై జరిగిన పోటీల్లో హన్సిక ఉపన్యసించినట్లు తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో హన్సికను అభినందించారు.

పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కృషి

వరంగల్ అర్బన్ : పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. 'సఫాయి మిత్ర సురక్ష షేహర్' కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్, ఎండోస్కోపీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కమిషనర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ మహిళా సిబ్బంది కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతిమ ఆస్పత్రి యాజమాన్యం హెల్త్‌కార్డులు ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సీఎంహెచ్ఓ రాజేష్, సెక్రటరీ విజయలక్ష్మి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ఓ రమేష్, ఎస్సై శ్యాం రాజ్, ఆస్పత్రి డైరెక్టర్లు డాక్టర్ అవినాష్ తిప్పని, డాక్టర్ రాహుల్ నారాయణ్, క్లినికల్ ఆంకాలజిస్ట్ సుచిత్ర తిప్పని, హెడ్‌నెక్ సర్జరీ ఆంకాలజిస్ట్ అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మేయర్ సుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



డీఈఓ కార్యాలయం ఆవరణలో ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

విద్యారణ్యపురి: మధ్యాహ్న భోజన కార్మికులకు తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని, కార్మికులకు పెంచిన వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా డీఈఓ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఒక్కో విద్యార్థికి రూ.25 స్లాబ్‌గా ఇవ్వాలని, నిత్యావసర వస్తువులు, గ్యాస్, కోడిగుడ్లు సరఫరా చేయాలని, వంటషెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, సామాజిక ప్రమాద బీమా పథకం కల్పించాలని, రాగిజావ ఇస్తున్నందున గ్యాస్, వంటపాత్రలు ఇస్తూ కుకింగ్ కాస్ట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. కేరళ ప్రభుత్వం రోజుకు రూ.600 చెల్లిస్తున్నట్లుగా తెలంగాణలోనూ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధరుమల రాంమూర్తి, బాధ్యులు గడ్డం లలిత, ల్యాగ విజయ, అయిలయ్య, దామెర కవిత, మహిళా కార్మికులు పాల్గొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఈఓ అబ్దుల్‌హైకి అందజేశారు.

గిట్టుబాటు ధరకు చాంబర్ విశేష కృషి

కాశిబుగ్గ: వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారులు సేవకే అంకితం కాకుండా వ్యవసాయదారుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విశేష కృషి చేస్తూ పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొంటూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించడం అభినందనీయమని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 వసంతాల సందర్భంగా ఓసిటీ ఇండోర్ స్టేడియంలో బుధవారం క్రీడా పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్, కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ రంగనాథ్ మాట్లాడుతూ నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా అభివృద్ధి చెందుతున్న వ్యాపార వ్యవస్థలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ ఇండస్ట్రియల్ ఎకనామీ కారిడార్‌గా ఎదుగుతోందన్నారు. ఏనుమాముల మార్కెట్, గొర్రెకుంట ఇండస్ట్రీ ఏరియా, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుల వల్ల భవిష్యత్తులో అనేక పరిశ్రమలు ఏర్పాటయ్యే అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, తోట జగన్నాథం, వేదప్రకాశ్, చంద్రమౌళి, ఎస్.శ్రీనివాస్, అల్లె సంపత్, దిడ్డి కుమారస్వామి, కంభంపాటి కుమారస్వామి, కటకం పెంటయ్య, యాదగిరి, నరసింహరావు, కరానీ స్పైసెస్ యజమాని రవి కరానీ, చాంబర్ అనుబంధ సెక్షన్ల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, గుమస్తా, దడువాయి, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య, పక్కన సీపీ

విద్యార్థుల మనసులో కలకాలం ఉంటారు



కుమార్‌ను సన్మానిస్తున్న అతిథులు

హసన్‌పర్తి: విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు వారి మనసులో ఎల్లకాలం ఉంటారని మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణరాజు అన్నారు. హసన్‌పర్తిలోని బాలురు జిల్లా పరిషత్ పాఠశాల, బాలికల జిల్లా పరిషత్ పాఠశాలల్లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన కుమార్, పద్మకు బుధవారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ రాజు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సేవ చేసిన వారు చిరకాలం గుర్తు ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యాదగిరి, పీఏసీఎస్ డైరెక్టర్ కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'ఆయుర్వేదిక్' సమస్యలు పరిష్కరించాలి

కాశిబుగ్గ: ఆయుర్వేదిక్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ ప్రభుత్వ ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈమేరకు ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ ప్రభుత్వ ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే, ఆయుష్ ఆర్‌డీడీ డాక్టర్ రవినాయక్‌ను కలిశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పృథ్వీరాజ్, కోశాధికారి డాక్టర్ జీఎస్.ధర్మరాజు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ మంజులారెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ హరికిషన్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ జయప్రకాష్ ఈసీ మెంబర్లు డాక్టర్ రాజేందర్, డాక్టర్ కవిత, డాక్టర్ శోభ, డాక్టర్ రాజేశ్వరి ఉన్నారు.



ఎమ్మెల్సీని సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

సంక్షిప్తంగా

ఎస్సీ వర్గీకరణ చేపట్టకపోతే కేంద్రంపై యుద్ధమే..



కాశిబుగ్గ: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించకపోతే కేంద్ర ప్రభుత్వంపై ఎమ్మార్పీఎస్ యుద్ధమే చేస్తుందని ఎమ్మార్పీఎస్ తూర్పు ఇన్‌చార్జ్ ఈర్ల కుమార్ హెచ్చరించారు. కాశిబుగ్గ జంక్షన్‌లో బుధవారం రాస్తారోకో నిర్వహించగా, ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని బీజేపీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు హామీని అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు మధుకర్, గిరి, మల్లన్న, రాజు, రాధిక, కృష్ణవేణి, సుభద్ర, లాజర్, భాస్కర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కుక్టా జేఏసీ ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని పరిపాలన భవనం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 17వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కుక్టా జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ మాట్లాడుతూ కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో కాంట్రాక్టు లెక్చరర్లు మధుశ్రీ, చంద్రశేఖర్‌రావు, అనిల్‌కుమార్, దామెర భిక్షపతి, రఘువర్ధన్ రెడ్డి, విద్యాసాగర్, నాగయ్య, సత్యజాల, సునీత, సుజాత, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.